Vol III
No 2

3rd March 1959
( Tuesday )

ANDHRA PRA...
5 JA
HYDERA...

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

### Part I — Questions and Answers

★

CONTENTS

| | |
|---|---|
| | PAGES |
| ORAL ANSWERS TO QUESTIONS | 41—66 |

PRINTED BY SHIVAJI PRESS, SECUNDERABAD
FOR THE DIRECTOR, GOVT PRINTING PRESS, HYDERABAD.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[PART I — QUESTIONS AND ANSWERS]

**OFFICIAL REPORT**

---

Thirty Sixth day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 3rd March, 1959.*

The House met at Half Past Eight of the Clock.

*[Mr. Speaker in the Chair]*

## ORAL ANSWERS TO QUESTIONS

*Primary Health Centres in Anantapur District.*

1176—

*(1367) Q.— *Sri S. Narayanappa [Put by Sri M. C. Seshadri (Rayadrug)]*: Will hon. the Chief Minister be pleased to state:

(a) the number of Primary Health Centres started in Anantapur District and their location;

(b) whether doctors and necessary required staff have been posted at all these centres; and

(c) the amount sanctioned for each centre for construction of building?

*The Chief Minister (Sri N. Sanjeeva Reddy)*: (a) 5 Centres.

I. Under Medical Plan.

1. Madakasira (Madakasira Community Development Block)
2. Chennakothapalli (Chennakothapalli stage I block)

II. Under Community Development Programme:

1. Roddam (Penukonda Block).
2. Talupula (Talupula Community Development Block).
3. Lepakshi (Kodeganhalli Block).

(b) Yes.

*Sri T Ramanarayana Reddy (Putlur)* May I know whether there are any other centres which have been sanctioned by the Government?

*Sri N Sanjeeva Reddy* I know, hon Member has also got one centre in his own village.

*Sri T Ramachandra Reddy*: May I know when the doctors will be posted, Sir?

*Sri N Sanjeeva Reddy* · First, we must have other provisions, like buildings, equipment, and other things. Then, a doctor will also be appointed.

*Sri T. Ramachandra Reddy* We are prepared to give a house or building free. I hope you will hasten up

*Sri N. Sanjeeva Reddy:* They also secure one concess- They will have to give us a lot of assistance, and certa y Government will consider it.

ఒక గౌరవ సభ్యుడు: ప్రయిమరీ హెల్తు సెంటర్సు గురించి D. M. O. గారు చెబుతూ, "పల్లెలలో స్థాపించేదానికి వీలులేదు. N. E. D. S. వారికి సౌకర్యాలు ఉండవు. పట్టణాలలోనే సౌకర్యాలు ఉంటాయి, అందుచేత రికమెండు చేయడంలేదు" అన్నారు. [illegible] instructions యిస్తారా గారు?

*Mr. Speaker*: It is a general question.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ): అనంతపురం జిల్లాలో డాక్టర్లు లేనటువంటి సెంటర్సు ఎన్ని ఉన్నాయో చెప్పగలరా?

శ్రీ యన్. సంజీవరెడ్డి: వారు జవాబు వినకుండా అడిగి ఉంటారు. జవాబు జగ్గయ్యపేట జ్ఞాపకంవచ్చి ఉంటుంది అనుకొంటాను. అనంతపురం జిల్లాలో అన్ని సెంటర్సులోనూ డాక్టర్లు ఉన్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం): ఈ హెల్తు సెంటర్సును, మొట్టమొదట బ్లాకు సెంటర్సు ఏర్పాటుచేసినవారే ఏర్పాటుచేశారా? లేకపోతే ప్రభుత్వమే ఏర్పాటుచేశారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి: సాధారణంగా ఈ బ్లాకు అడ్వయిజరీ కమిటీలు ఏర్పాటుచేస్తూ ఉంటారు. కాని ఆ కమిటీలవారు ముందు ఒక తీర్మానముచేసి, ఆ తీర్మానము కాదని తరువాత యింకో తీర్మానం చేయడం జరుగుతూవున్న సందర్భాలలో

ప్రభుత్వం కలుగచేసుకోవలసి ఉంటుంది. లేకపోయినట్లయితే ప్రభుత్వం ఎప్పుడూ కలుగజేసుకోదు.

## *Research Laboratory and Factory at Hyderabad*

1177—

*(1479) Q — *Sri M Nagi Reddy* (*Macherla*) : Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government decided to establish a research laboratoary and a factory at Hyderabad for the manufacture of vaccine , and

(b) if so, the estimated expenditure thereon and the share of the Central Government ?

*Sri N. Sanjeeva Reddy* (a) It is proposed to establish at Hyderabad a Central Public Health Laboratory on the lines of King Institute, Madras, during the Second Five Year Plan period for the manufacture of vaccine and sera.

(b) The estimated expenditure involved in this proposal is Rs. 24.00 lakhs (Rs. 10.00 lakhs recurring and Rs. 14.00 lakhs non-recurring). Government of India have declined to give assistance to this scheme

శ్రీ యం. నాగిరెడ్డి : అధ్యక్షా ! మన రాష్ట్రానికి కావలసిన వేక్సిన్, మదరాసు కింగ్ ఇన్‌స్టిట్యూట్ నుంచే తెప్పించుకోవడం జరుగుచున్నదా ? లేక ఇతర ప్రాంతాలనుంచికూడ తెప్పించడం జరుగుతున్నదా ? అలా తెప్పించినట్లయితే సంవత్సరానికి ఎంత ఖర్చు అవుతున్నది ?

శ్రీ యన్. సంజీవరెడ్డి : సాధారణంగా మదరాసునుంచే తెప్పించుకొంటున్నాము. ఏదైన అంటువ్యాధులతో కలరా మొదలైనవి, చాల హెచ్చుస్థితిలో ఉన్నప్పుడు మాత్రం బొంబాయి మొదలైన రాష్ట్రాలనుంచి తెప్పించుకోవడం జరుగుతున్నది. పుష్కరం సమయంలో ఆ విధంగా తెప్పించుకొన్నాము. ఆవిధంగా తెప్పించినదానికి ఎంత ఖర్చు అయినదీ యిప్పుడు చెప్పలేను.

శ్రీ యం. నాగిరెడ్డి : ఇటువంటి factory రెండవ పంచవర్ష ప్రణాళికలో పెట్టినట్లు అంటున్నారు. కనీసం 1959-60 లో నైనా ప్రారంభము అవుతుందా ?

శ్రీ యన్. సంజీవ రెడ్డి : అప్పుడే గ్రాంటు కూడ శాంక్షన్ చేయడం జరిగినది. ఇది క్రొత్తది ఏమీ కాదు. కింగ్ ఇన్‌స్టిట్యూట్ లోవారినే తెచ్చుకొన్నాము. వారు ఆ పని చూస్తున్నారు. We have already issued orders for implementation.

శ్రీ యస్. కె. శేషాద్రి. కేంద్ర ప్రభుత్వం loan assistance యివ్వడానికి నిరాకరించినట్లు మంత్రిగారు సెలవిచ్చారు. ఆ విధంగా మన రాష్ట్రానికే జరిగినదా? లేక ఇతర రాష్ట్రాలకు అటువంటి సహాయం ఏమైన జరిగినదా?

శ్రీ యన్. సంజీవరెడ్డి : ప్లానులో ఉన్న స్కీములకు తప్పకుండా యిస్తారు. ముందు ప్లానులో include కావాలి. మనం ఆవిధంగా ప్లానులో చేర్చకుండా కొన్ని కార్యక్రమాలను జరిపిస్తున్నాము. ఉదాహరణకు గాంధి మెడికల్ కాలేజీ, కర్నూలు మెడికల్ కాలేజీలు ఉన్నవి. వాటిని ప్లానులో చేర్చలేదు. అయినప్పటికి కర్నూలు మెడికల్ కాలేజీకి కేంద్రం సహాయం యిస్తున్నది. నిన్ననే గాంధి మెడికల్ కాలేజి గురించి ఉత్తరం వచ్చింది.

Evidently, in this sector, there is no provision for assistance. For Kurnool Medical College they gave assistance. For Gandhi Medical College, they could not. Yesterday, I received a communication from the Minister saying that he was not in a position to give any assistance.

దానికి కేంద్రం ఏ విధమైన సహాయం చేయలేకుండా ఉన్నట్లు, అందుకు విచారం వెలిబుచ్చుచున్నట్లు అందులో తెలియపరచారు. వాళ్ళకు provision ను బట్టి యిస్తారు.

శ్రీ యం. నాగిరెడ్డి : మద్రాసువారు మనకు సప్లయిచేయాలని అగ్రిమెంటు ఉన్నది కాబట్టి, వారు సప్లయిచేయలేకపోతే తెప్పించుకొంటున్నారా? లేక stock చాలక తెప్పించుకొంటున్నారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి : అత్యవసరపరిస్థితులు ఏర్పడినప్పుడు, పెద్దమొత్తాలు కావలసివచ్చినప్పుడు తెప్పించుకోవడం జరుగుతున్నది. కాని, మామూలు పరిస్థితులలో మద్రాసువాళ్లు సప్లయిచేస్తూనే ఉన్నారు. మద్రాసువాళ్లు తయారుచేసి పంపిస్తున్నారు కలరాలాంటి జబ్బులు అనవసరంగా !

## *Maternity Centre at Bhadrachalam.*

1178—

*(2061) Q.— *Shrimati P. Vani Ramana Rao* [*Put by Smt. T. Lakshmikantamma*] (*Khammam-General*): Will hon. the Chief Minister be pleased to state:

Whether there is any proposal to shift the maternity centre of Bhadrachalam to any other nearby village?

*Sri N. Sanjeeva Reddy*: The answer is in the negative.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ : అధ్యక్షా! దగ్గరలో ఉండే దుమ్ముగూడెమునకు ఆ సెంటరును మార్చడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి : భద్రాచలంపై అంత కోపం ఎందుకు? అక్కడ ఉన్నదానిని మార్చమని అడగటంకంటె, యింకొకటి పెట్టమని అడగండి కావలసివస్తే.

శ్రీ కె. యల్. నరసింహారావు (యల్లందు-జనరల్) : అక్కడ అవసరాలు ఎక్కువ అవుతున్నాయి కాబట్టి, ప్రభుత్వం వెంటనే క్రొత్తదానిని స్థాపించుట కష్టమని ఆ విధంగా మార్చమని కోరుతున్నాను. దీనిని గురించి ఆలోచిస్తారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి : దుమ్ముగూడెంలో ఈ అవసరాలు క్రొత్తగా ఏమి వచ్చినవి కావు. దానికి పెద్ద సాక్ష్యంకూడ లేదు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ : పోనీ క్రొత్తది ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి : ప్రత్యేక ప్రశ్న వేస్తే ఆలోచిస్తాను.

## *M. B. B. S. Course.*

1179—

*(2066-F) Q.—*Sri R Tirupathi Rao* [*Put by Sri N. C. Seshadri*]: Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that 75% of the M. B. B. S. course is being taught to students of G. C. I. M.; and

(b) if so, will Government provide facilities for G. C. I. M. students to complete the M. B. B. S. course?

*Sri N. Sanjeeva Reddy*: (a) There is no G. C. I. M. course in the State.

(b) Does not arise.

శ్రీ యన్. సి. శేషాద్రి : G. C. I. M. ప్యాసయినవారికి 9 నెలల సర్జరీ కోర్సు కల్పించినట్లు యిదివరకు ప్రభుత్వం తెలిపినది. అటువంటి సర్జరీ కోర్సుకు ఏమైన అవకాశం ఉన్నదా?

శ్రీ యన్. సంజీవరెడ్డి : G. C. I. M. కు సర్జరీ కోర్సు క్రింద తెలిపినట్లు నాకు జ్ఞాపకం లేదు. దీనికి M. B. B. S. స్టేటస్ యివ్వాలని ప్రభుత్వందగ్గరకు వచ్చింది. దానికి ప్రభుత్వం ఒప్పుకో లేదు. మన రాష్ట్రంలో G. C. I. M. లేదు.

మద్రాసునుంచి ఎవరో ఒకరిద్దరు ప్యాసయి వచ్చినంతమాత్రాన రూల్సు మార్చవలసిన పనిలేదు.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వడమలపేట): మద్రాసులోని కాలేజ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్‌లో ఆంధ్ర విద్యార్థులు చదువుకోడానికి కొన్ని సీట్లు రిజర్వు చేస్తారుకదా?

శ్రీ యన్. సంజీవరెడ్డి: ఇప్పుడు ఆ రిజర్వేషన్ను ఉపయోగించుకోవడం లేదు. అయితే కొంతమంది ఆంధ్రులు అక్కడ చదువుకొంటున్నారు. ఈ మధ్యనే నేను వారి సభలో ప్రసంగించాను.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు: మనకు 38 పర్సెంట్ రిజర్వేషన్ ఉన్నది కదా?

శ్రీ యన్. సంజీవరెడ్డి: మనము ఆ రిజర్వేషన్ను ఉపయోగించుకుంటే వారికి కొంత డబ్బు ఈయవలసి ఉంటుంది. అందువల్ల మానుకొన్నాము.

శ్రీ యన్. సి. శేషాద్రి: ఇదివరలో మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు చాలమంది ఆంధ్ర విద్యార్థులు జి. సి. ఐ. ఎమ్.; ఎల్. ఐ. ఎమ్. పరీక్షలు ప్యాసు కావడం జరిగింది. మద్రాసు రాష్ట్రంలో జి. సి. ఐ. ఎమ్. వారిని కొన్ని హాస్పిటల్సులో అసిస్టెంటు సర్జన్సుగా తీసుకొనినట్లు తెలుస్తున్నది. కాబట్టి మన రాష్ట్రంలో కూడా జి. సి. ఐ. ఎమ్. వారిని అసిస్టెంటు సర్జన్సుగా రిక్రూటు చేయడానికి ప్రభుత్వం యోచన చేస్తుందా?

శ్రీ యన్. సంజీవరెడ్డి: యోచన చేస్తాము. కాని ఎమ్. బి. బి. ఎస్. జీతాలు కావాలంటున్నారు. అదే మాత్రం కష్టం.

శ్రీ పి. గోపాలురెడ్డి (తిరుపతి-జనరల్): ఎమ్. బి. బి. ఎస్. లో ఉత్తీర్ణులైన డాక్టరు చాలినంతమంది లేరు కనుక జి. సి. ఐ. ఎమ్.; ఎల్. ఐ. ఎమ్. కోర్సులు చదివినవారిని వేస్తారా? ఇంకా షార్టు టరమ్ కోర్సెస్ ఏర్పాటు చేసి డాక్టరుల కొరత తగిస్తారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి: అటువంటి ఆలోచన లేదు. మెడికల్ కాలేజీసను ఇంకా ఎక్కువ చేస్తున్నాము. జి. సి. ఐ. ఎమ్. కు కూడా ఎమ్. బి. బి. ఎస్. కు చదువుకోవడానికి పట్టేటంత కాలము, డబ్బు కూడా కావలసి ఉన్నది. ఇంకో ఆరు నెలలలోనో, ఒక సంవత్సరంలోనో మెడికల్ కాలేజస్ సంఖ్య పెరుగుతుంది కనుక, ఎమ్. బి. బి. ఎస్. పూర్తి కోర్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది గనుక షార్టుటరం

కోర్సెస్ అవసరం లేదు. ఇంకొక 2, 3 ఏండ్లలో క్రొత్తగా స్థాపించిన కాలేజీలనుంచి ఉత్తీర్ణులైనవారు వస్తే డాక్టరుల కొరత ఉండదు. భారతదేశంలోని ఇంకే రాష్ట్రంలోను ఇన్ని మెడికల్ కాలేజీలు లేవు

## *Deductions of H. R. A. from the Emoluments of U. D. C.*

1180—

*(2372) Q.— *Sri G. Ramaswamy Reddy* [ *Put by Srimati T. Lakshmikantamma* ] Will the hon. Minister for Finance be pleased to state.

(a) is it a fact that the amount deducted from the emolument of an Upper Division Clerk towards house rent for Government quarters is more that of a Superintendent, and

(b) if so, whether the Government will rectify the anomaly?

*The Minister for Finance (Sri C. Brahmananda Reddy)* : (a) No, Sir.

(b) Does not arise

## *Constructions of a Wall in a Gantlakunta Across the Road.*

1181—

*(1998) Q.— *Sri S. K V Prasad* [*Put by Sri K Ramachandra Reddy*] (*Ramannapet*) Will the hon. Minister for Revenue be, pleased to state:

(a) whether Kundur Gopal Reddy of Rangapur, Janggon taluk, Warangal District, constructed a wall in Gantlakunta across the main country-track rudning from Rangapur to Posampalli thus obstructing it and forced the traffic to go via a very narrow route in the village; and

(b) whether the Government has taken any action to remove this obstruction?

*The Minister for Revenue (Sri K. Venkata Rao)* : (a) and (b) It is a fact that Sri K. Gopal Reddy constructed a wall in Gantlakunta across the main country-track running from Rangapur to Pochampalli. But this has been done only to facilitate more convenient traffic as the previous cart-track was very narrow and a zig-zag one inconvenient for traffic purposes. Sri Gopal Reddy has also constructed a new wide road in his patta land at his own cost. Hence no action has been taken for the removal of the wall.

శ్రీ కె. గోపాల్ రెడ్డిగారు అనే ఆయన రంగాపురంనుంచి పోచంపల్లికి వెళ్ళే త్రోవలో దారి కడ్డంగా ఒక గోడ కట్టినమాట నిజం. దానివల్ల ప్రజానీకానికి ఉప

కారణమే జరిగింది. ఇదివరకు అక్కడ ఉన్న బండి త్రోవ చాల వంకరటింకరలతోటి కొండలు ఎక్కుతూ ఉండేది. ఇప్పుడు ఆయన తన స్వంత ఖర్చుతో వెడల్పైన రోడ్, తిన్నగా మార్చినందుగా చేసి వెనుకటిదానిని ఆయన తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంలో ప్రత్యేకమైన చర్య అవసరంలేదని ప్రభుత్వం భావించినది.

శ్రీ జి. ఎలమందారెడ్డి (కనిగిరి): రోడ కట్టుటకు ప్రభుత్వంవారి అనుమతి తీసుకొన్నారా? కొత్తగా వేసిన త్రోవ ఇదివరలో ఉన్న త్రోవకన్న చిన్నదికాదా?

శ్రీ కె. వెంకటరావు: ప్రజానీకానికి ఎక్కువ ఉపయోగపడగలదిగా తయారుచేయబడినది. ప్రభుత్వంవారియొక్క అనుమతి తీసుకోలేదు. కాని స్థానిక అధికారుల అనుమతి తీసుకోబడినది. తెలంగాణాలో ఉన్న పద్ధతిలో అది చాలు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: క్రొత్త త్రోవ ప్రైవేటు రోడ్‌గా ఉన్నదా? పి. డబ్ల్యు డి కి గాని, లోకల్ బోర్డు డిపార్టుమెంటుకుగాని తెలంగాణా రూల్సు ప్రకారం స్వాధీనం చేయబడినదా?

శ్రీ కె. వెంకటరావు: అది రాస్తా కాదు. బండితోవ (Cart track) మాత్రమే. ఇదివరకు Cart track మీద ప్రజానీకానికి ఎటువంటి హక్కు లున్నాయో ఇప్పుడు కొత్తగా వేసినదానిమీదకూడ అటువంటి హక్కులే ఉంటాయి. అంటే పోరంబోకుమీద ఉన్న హక్కులుంటాయి. మనం పోరంబోకు అంటాము. తెలంగాణాలో ఇంకో పేరుతో పిలుస్తారు.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్ జనరల్): స్థానిక అధికారుల ఆమోదం తీసుకొన్నారన్నారు. ఎవరు ఆ స్థానికాధికారులు?

శ్రీ కె. వెంకటరావు: కలెక్టరుగారు.

శ్రీ జి. ఎలమందా రెడ్డి: పోరంబోకుగా మార్చటానికి చాలా ప్రొసీజరు ఉన్నది. పట్టాభూమినుంచి త్రోవవేసిన భాగాన్ని విడదీసి పోరంబోకు చేశారా? లేక ప్రభుత్వానికి హక్కు ఉన్నదని అనుకుంటున్నారా?

శ్రీ కె. వెంకటరావు: పోరంబోకు అన్న శబ్దానికి రెండు అర్థాలున్నాయి. ఆంధ్ర ప్రాంతంలో ఒక అర్థం, తెలంగాణా ప్రాంతంలో ఇంకొక అర్థం ఉన్నాయి.

శ్రీ కె. ఎల్. నరసింహారావు: ఈ విధముగా చాలా సందర్భములలో జరుగుతున్నది. గ్రామాలలో అమాయక ప్రజలను లోబరచుకొని గవర్నమెంటు పట్ట ముఖ్య అక్రమంగా గోడలు కట్టడం, తరువాత ఆ భూములలోనుంచి మార్గు పోరాదని

అడ్డపడడం జరుగుతున్నది. ఈ త్రోవకు అడ్డము కట్టుటకు ఆయన కలెక్టరుగారిపర్మిషన్ తీసుకొన్నారా?

శ్రీ కె. వెంకటరావు : ఈ విషయంలో జవాబు చెప్పాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : కలెక్టరుగారి దగ్గరినుంచి పర్మిషన్ తీసుకున్నారా?

శ్రీ కె. వెంకటరావు . కలెక్టర్ అన్న పేరుకూడా నేను ఉపయోగించాను. కావలెనంటే రికార్డులలో చూచుకోవచ్చు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి : పోరంబోకుగా మారినట్లు రెవిన్యూ రికార్డ్సులో నమోదుచేయడం జరిగిందా? ఆయన ఆక్రమించుకున్న భూమిని పట్టాభూమి గాను, ఆయన క్రొత్తగా త్రోవ వేసిన భూమిని పోరంబోకుగాను మార్పుచేశారా?

శ్రీ కె. వెంకటరావు · పోరంబోకులకు సర్వే జరుగలేదు. వాటికి నంబర్లు లేవు. ఆయన ఇచ్చినదానికి నంబరు ఉన్నది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి : ప్రభుత్వ రికార్డ్సులో మార్చివారా? లేదా? లేకపోయినట్లయితే ఆ భూమి తనదని ఉత్తరోత్తరా ఆయన అనడానికి వీలు ఉంటుందా?

శ్రీ కె. వెంకటరావు. ఆ విధముగా అనడానికి వీలులేదు. దానిని గవర్నమెంటువారు తీసుకున్నారు. అది అందరకు ఉపయోగిస్తుంది

## *Facilities to Political Sufferers.*

1182—

*(2155) Q.—*Sri R. Gunnayya (Pathapatnam-Reserved)* : Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether facilities have been provided to the political sufferers in Andhra area to sell away for their needs the lands granted to them by the Governmet ; and

(b) if not, when the said facilities will be provided to them ?

*Sri K. Venkata Rao* : (a) Under the scheme relating to political sufferers lands assigned to the political sufferers can be alienated after a period of ten years.

(b) Government do not propose to allow the political sufferers to alienate the lands granted to them within the period of ten years.

(ఎ) రాజకీయ బాధితులకు సంబంధించినటువంటి పథకాలకక్రింద వారికి ఇచ్చిన భూములను 10 సం. లోపల అమ్ముకొనుటకు వీలు లేదు.

(2) అలాంటి మార్పు చేయడానికి ప్రభుత్వం ఆలోచించడం లేదు.

(శ్రీ) పి. గున్నయ్య : రాజకీయ బాధితులకు భూమి ఇచ్చారు. ఆ భూమిని వ్యవసాయానికి లాయకీగా చేయడానికి వారు అప్పులు చేయవలసివస్తుంది. అందుకు గాను వారు కొంత భూమిని అమ్ముకోడానికి అవకాశం కల్పిస్తారా?

మిస్టర్ స్పీకర్ : 10 సంవత్సరములలోపల అమ్ముకోడానికి వీలు లేదు. ఈ నిబంధన సవరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు చెప్పారు.

(శ్రీ) పి. గున్నయ్య : చేసిన అప్పులు తీర్చుకోడానికి 10, 20 సెంట్లయినా అమ్ముకోటానికి సదుపాయము కలుగచేస్తారా?

(శ్రీ) కె. వెంకటరావు : రాజకీయ బాధితులకు జీవనాధారము కలుగ చేయుటకే యీ స్కీము అమలుజరుపబడింది. ఆ స్కీముకు వర్తించే నిబంధనలను మార్పుచేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు.

(శ్రీ) కె. ఎల్. నరసింహారావు : భూమిని అమ్ముకోడానికి వీలులేదన్నారు. ఐతే భూమిలోని పాటిమట్టిగాని, ఇతర ఖనిజాలనుగాని అమ్ముకోరాదా?

మిస్టర్ స్పీకర్ : శ్రీ నరసింహారావుగారు నా అనుమతి తీసుకోనిదే ఆ విధంగా ప్రశ్నించరాదు.

(శ్రీ) బి. ధర్మభిక్షం (నల్గొండ) : 10 సం.ల లోపల అమ్ముకోడానికి వీలు లేదన్నారు. ఐతే కొన్ని సందర్భాలలో వితంతువుల్లు, చిన్న పిల్లలు ఉంటే అమ్ముకోవలసిన అవసరం ఉంటుంది. అటువంటి సందర్భములలో, ఎగ్జంప్షన్సు యీయడానికి అవకాశం ఉంటుందా?

(శ్రీ) కె. వెంకటరావు : ఎగ్జంప్షన్సు యీయడానికి వీలులేదు. అసలు స్కీములో అలా ఉన్నది. ఐతే ఇంకొక కనెసెషన్ ఉన్నది. సాగుకు లాయకీ కాని భూమి ఉంటే వారు "ఆ భూమిని వదిలిపెట్టుకుంటున్నాము" అని వ్రాసి ఇస్తే ఇంకొకచోట భూమి ఇవ్వడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదని ఉత్తర్వులున్నాయి.

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులు నా అనుమతి తీసుకొన్న తర్వాతనే సప్లిమెంటరీ ప్రశ్న వేయాలికాని ఊరకనే లేచి గడగడా మాట్లాడకూడదు.

(శ్రీ) ఇ. చిన్నప్ప (మహబూబ్‌నగర్) : తెలంగాణాలో కూడా రాజకీయ బాధితులకు భూము లిచ్చే విషయమై ప్రభుత్వం యోచనచేస్తున్నదా? ఇందుకు ఒక కమిటీకూడ ఏర్పాటుచేయబడిందా? ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నదో తెలియజేస్తారా?

(శ్రీ) కె. వెంకటరావు : దీనినిగురించి రాష్ట్ర కాంగ్రెసువారి సలహా కోరినాము. వారి సలహా రాగానే యోచనచేస్తాము.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : రాజకీయ బాధితులకు యిచ్చిన భూములను అమ్ముకోనకూడదన్నారు. ఐతే ఆ భూములలో ఉండే పాటిమట్టినికాని, ఖనిజములనుగాని అమ్ముకోవచ్చునా?

శ్రీ కె. వెంకటరావు : ఖనిజము అమ్ముకొనే హక్కు ఎవరికీ లేదు. మన స్వంత భూములలోకూడా లేదు. ఇక పాటిమట్టి అమ్ముకునే సంఘటన నాకు తెలిసినంతవరకు యీ పది సంవత్సరములలోపల ఒకటే జరిగింది. ఆ స్థలంలో సుమారు 76, 77 వేల రూపాయల పాటిమట్టిని అమ్మిన తరువాతనే దానిని ఎసైన్ చేశారు.

ఒక గౌరవసభ్యుడు : రాజకీయ బాధితులకు డబ్బు లేక వారు భూములను సాగులోనికి తీసుకొనిరాలేకపోతున్నారు. అందువల్ల ప్రభుత్వం రాజకీయ బాధితులకు కొంత ధనం అప్పుగానైనా ఇవ్వటానికి యోచిస్తారా?

శ్రీ కె. వెంకటరావు : భూమి తనఖామీద అప్పు ఇవ్వడానికి ఇదివరకే ఏర్పాట్లు చేయడం జరిగింది. చాలమంది అప్పులు తీసుకున్నారు; తీర్చివేశారుకూడా?

శ్రీ పి. నరసింగరావు : అధ్యక్షా! ముఖ్యమంత్రిగారికిని, గౌరవసభ్యులు రామాచారిగారికిని ఇచ్చిన భూములు నిరుపయోగముగ ఉన్నట్లుగా వారు చెప్పారు. కనుక దానికి alternative గా వారికి ఏమైనా ఇప్పించడానికి ఆలోచిస్తారా?

శ్రీ కె. వెంకటరావు . వారు 'ఇది వదులుకొన్నామని' వ్రాసి ఇచ్చినట్లైతే వస్తుందిగాని, నరసింగరావుగారి కోరిక ప్రకారం ఆ మార్పు జరగదు అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. నాగిరెడ్డి : అధ్యక్షా! ఆ పాటిమట్టిలో 60, 70 వేలు వచ్చిన తరువాత, పనికిరానప్పుడు ప్రభుత్వానికి ఇచ్చామన్నారు. ఆ విధంగా పాటిమట్టిని గుంటలు పెట్టి తీసివేసిన తరువాత మళ్ళీ అది సాగుకుమాత్రం ఏమి పనికివస్తుంది? అది తీసుకొన్నప్పటికీ మళ్ళీ అమ్ముకొంటున్నారు అని ప్రభుత్వానికి న్యాస్తులవస్తున్నాయా ?

శ్రీ కె. వెంకటరావు : ఈ మాత్రం నాగిరెడ్డిగారిలాంటి అనుభవజ్ఞులకు తెలియకపోవడం ఎట్లాగు? ఆ పాటిమట్టి ఊరిలో త్రవ్వినా, మన పొలంలో త్రవ్వినా, తిరిగి నల్లమట్టి తీసుకొనివచ్చి ఆ గోతులలో వేసుకొని వ్యవసాయం చేసుకొంటారు అనే సంగతి వారికి తెలియదని అనుకోను.

## *Electricity Supply in Certain Taluks of Nellore District.*

1183—

*(884) Q. *Sri S. Kasi Reddy (Podili)*: Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) whether the Government are in receipt of petitions in the month of August, 1958 for the supply of electricity from Machkund for agricultural development in the taluks of Darsi, Podili and Kanigiri of Nellore District, and

(b) if so, the action taken by the Government thereon?

*The Minister for Irrigation & Power* (*Sri J. V. Narasinga Rao*):

(a) No, Sir.

(b) Does not arise

శ్రీ ఎస్. కాశిరెడ్డి : అధ్యక్షా! ఇప్పుడు August అనేది సరిఅయినా కాక పోయినా, పోయిన సంవత్సరం 16 వేల సంతకాలతో 4, 5 తాలూకాలనుంచి, అక్కడి మంత్రిగారికి తీసుకువచ్చి, ఇచ్చాము. అందువల్ల ఆ విషయం మంత్రిగారికి స్పష్టంగా తెలుసు. కనుక ఆ విషయం గురించి చెప్పగలరా?

శ్రీ జె. వి. నరసింగరావు : ప్రత్యేకంగా ప్రశ్న ఆగస్టు అని మీరు వేశారు. కనుక జరిగి ఉంటుంది. నాకుకూడా ఈ విషయంలో ఎన్నో సార్లు దరఖాస్తులు ఇతర మాసాలలో వచ్చాయి. Agricultural Minister గారికికూడ petitions వచ్చాయి. Revenue Minister గారికికూడా వచ్చాయి. దర్శి తాలూకాలో ఇదివరకే electrify చేయబడింది. దానిలో కొన్ని domestic connections, street lines కొరకు ఇంకొక scheme Additional Chief Engineer గారు తయారు చేశారు. కాని దాంట్లో agricultural loads కు మాత్రం సౌకర్యం లేదు. దానిని pull down చేయమని ప్రభుత్వం వారినికోరింది. పొదిలి తాలూకా head-quarters లో ఇవ్వబడింది. ఇంకా 7 Kilo watts set ఒకటి అక్కడ అమర్చి ముందుచీమకుర్తి నుండి, గుంటూరు district నుండి, మాచ్ ఖండ్ power సదుపాయము కలిగించడానికి high tension lines వేయాలని ఒక స్కీము పరిశీలనలో ఉన్నది. కనిగిరి తాలూకా headquarters కు కూడా ఇదివరకే విద్యుచ్ఛక్తి ఇవ్వబడింది ఇంకొక స్కీము Additional Engineer పర్యవేక్షణలో ఉన్నది.

శ్రీ ఎస్. కాశిరెడ్డి : ఇప్పుడు పొదిలిలో Supervisor గారు ఉన్నారు. వారు గ్రామాలకు వెళ్ళి ఎస్టిమేట్సు వేస్తున్నారు. Agricultural purposes కోసం బావులకు electricity ఇవ్వడానికి, వాటినిగురించి estimates వచ్చాయా?

శ్రీ జె. వి. నరసింగరావు : ఇంతవరకు రాలేదు. Additional Chief Engineer నుంచి వచ్చిన తరువాత పరిశీలిస్తాము. సామాన్యంగా agricultural loads కు ప్రాధాన్యత ఇస్తున్నాము.

శ్రీ జె. యల్లమందారెడ్డి : అధ్యక్షా! ఇప్పుడు కనిగిరి తాలూకు Diesel set మాత్రం ఉన్నది. ఇప్పుడు పొదిలినుంచి కనిగిరికి, మాచ్ ఖండ్ నుంచి కలపాలని

ఒక స్కీముకూడా ఉన్నది. ఇదివరకు కర్నూలునుంచికూడా స్కీము ఉండినది. దానిని ఎంతకాలములో అమలుజరుపుతారో సెలవిస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు : ఈ స్కీముమాత్రం పరిశీలనలో ఉన్నది. మాచ్‌ఖండ్ power చీమకుర్తినుంచి గుంటూరు జిల్లాకు ఉన్నది. అక్కడనుంచి కలపాలనేది estimates పూర్తి అయిన తరువాత, funds ఎప్పుడు available గా ఉంటాయో, అప్పుడు తీసుకోడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ యస్. కాశిరెడ్డి . అధ్యక్షా ! వెనుకబడిన ప్రాంతాలలో, కేవలం వర్షాలమీద ఆధారపడుతున్నారు. అక్కడ వారికి బావులే ఆధారము. అందువల్ల వాటికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ జె. వి. నరసింగరావు : వెనుకబడిన ప్రాంతాలకు సరఫరా చేసే విషయం తప్పకుండా ఆలోచిస్తూనే ఉన్నాము. వెనుకబడిన ప్రాంతాలకే ఎక్కువ సరఫరా చేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాలు నడుపుతున్నాము.

## *Grants to the Local Development Works.*

1184—

*(2504) Q.— *Sri M Satyanarayana Raju, Sri P. Rajagopal Naidu [Put by Sri A. Yeruku Naidu (Salur-General)]* Will the hon. Minister for Planning be pleased to state ·

(a) whether it is a fact that the State Government recommended to the Centre to continue giving grants to the Local Development Works till atleast most of the area in the state is covered under National Extension Service; and

(b) if so, the reply of the centre thereon ?

*The Minister for Planning & Development (Sri V. B. Raju):*

(a) The state Government recommended to the Planning Commission for the continuance of the Local Development Works Programme upto the end of the Second Plan period.

(b) The Planning Commisson have since intimated that the Scheme will be continued for 1959-60 also, but for drinking water supplies only.

శ్రీ ఎ. ఎరుకునాయుడు : అధ్యక్షా ! మాటలు మాత్రం Planning Commission approve చేసినట్లు చెప్తున్నారు. అసలు extension schemeలో cover కాని, మాత్రమే కాకుండా, కొత్తవి అన్నిటిని వచ్చే సంవత్సరంవరకు continue చేయవలసిందిగా కోరుతున్నాము. కనుక దానికి తిరిగి ఉత్తరువులిస్తారా ప్రభుత్వం అని అడుగుతున్నాము.

(శ్రీ) బి. వి. రాజు : ఈ విషయాలగురించి సంప్రతింపులు జరిగినతరువాతనే కేంద్ర ప్రభుత్వము ఈ విషయముగా నిర్ణయించింది. మరి, ఇకముందు ఏమి చేస్తారో చెప్పలేను.

(శ్రీ) ఎల్. లక్ష్మణదాస్ (పాతపట్నం-జనరల్) : అధ్యక్షా! ఇప్పుడు మన అనుభవాన్నిబట్టి ఈ L. D. Works లో చాలా మంచి పనులు అవడమే కాకుండా, గ్రామాలలో చాలా ఉత్సాహకరంగా పనిచేస్తున్నారు. కాబట్టి ఒక్క నూతులు గురించే కాకుండా తక్కిన పనులలోకూడా మన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మళ్ళీ మన ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి, ఈ L. D Works విషయంలో హెచ్చు మొత్తము కేటాయిస్తే ప్రజలు చాలా సంతృప్తికరంగా, ఉత్సాహంగా చేస్తున్నారు కాబట్టి, దీనిని ప్రోత్సహించడానికి ఈ ప్రభుత్వము మళ్ళీ ప్రయత్నం చేస్తారా?

(శ్రీ) వి. బి. రాజు : ఇన్నాళ్ళనుంచి కార్యక్రమం జరుగుతున్నాకూడా, ఇంకా మంచినీళ్ళు లేని గ్రామాలు ఉన్నాయి. అసలు ఈ కార్యక్రమం అన్నిటికంటె ముందు కావాలి. అందుచేత, మన రెండవ పంచవర్ష ప్రణాళిక లోపల, ఏ గ్రామం లోను మంచినీళ్ళకు ఇబ్బంది లేదు అని అనిపించుకోడానికిగాను కార్యక్రమం ఉద్దేశించబడింది.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు : ఈ మంచినీళ్ళ స్కీములు, ఇదివరకు ఉండేటటువంటి N. E. S. and C. D. కేంద్రాలలోకూడా take up చేయడానికి అవకాశం ఉన్నదా?

(శ్రీ) వి. బి. రాజు : లేదండి. Non-block areas లో మాత్రమే అవకాశముంది.

(శ్రీ) ఎ. ఎరుకునాయుడు : ఈ నూతులుకూడా half contribution ఉన్నదా, లేక మూడువంతులు ఉన్నదా; ఈ L. D. Schemes క్రింద?

(శ్రీ) వి. బి. రాజు : ఇదివరకు ఉన్న స్కీము ప్రకారం, సగము contribution ఉన్నదనుకొంటాను.

(శ్రీ) ఎ. ఎరుకునాయుడు : నూతులకు ¾వంతు contribution ఇచ్చేటట్లు చూస్తారా?

(శ్రీ) వి. బి. రాజు : అసలే కాదండి. Self-governing Institutions, అంటే District Boards మొదలైనవాటినుంచికూడా contributions ఇవ్వవచ్చు.

ఒక గౌరవ సభ్యుడు : Block areas లో మొత్తం పూర్తి కానటువంటి సందర్భంలో, ఈ L. D. Works క్రిందనే కొన్ని పంచాయతీలు వారివారి గ్రామా

లకు కావలసిన పనులు జరుపుకొంటూ ఉన్నాయి. మరి L. D. Works క్రింద ఇప్పుడు బావులకు మాత్రం ఇస్తున్నామని అంటున్నారు. మరి పూర్తి కావలసినటువంటి రోడ్లు అటువంటి పనులు చాలా అవసరంగా కావలసి ఉన్నాయి. కాబట్టి మొత్తం block areas గా తయారయ్యేవరకు, ఈ L. D. Works పైనా extend చేయడానికి అవకాశమున్నదా.

శ్రీ వి. బి. రాజు : ఈ సంవత్సరం ఆఖరువరకు బాకీగా ఉన్న పనులన్నీ కూడా పూర్తి చేయవలసిందని ఉత్తరువులు ఇవ్వబడినాయి. బహుశా అన్ని జిల్లాలలోను కూడా ఆ ప్రకారంగా కోరబడిన పనులన్నీ పూర్తి చేసి ఉంటారు. నేను ఇదివరకే మనవి చేసినట్లు, భారత ప్రభుత్వం ఈ పద్దుక్రిందనే డబ్బు ఇస్తున్నారు. ఇక ముందు ఏమి జరుగుతుందో చెప్పలేను.

శ్రీ యం. నాగిరెడ్డి : ఈ కొదవ పనులు చేయడానికి మొన్ననే, వారము రోజులక్రిందనే, orders ఇచ్చారు అంటే ఇంకా పనులు ప్రారంభించలేదన్నమాట. అందువల్ల ఇప్పుడు ప్రారంభించిన పనులు ఏమైనా మార్చిలోపల పూర్తి కాకుండా మిగిలితే, కనీసం వాటినైనా spill over works క్రింద చేయడానికి పూను కొంటుందా ?

శ్రీ వి. బి. రాజు : సంవత్సరం క్రిందనే ప్రభుత్వంవారు orders ఇచ్చినారు. కొత్త పనులేవి తీసుకోవద్దు, పాతపనులు పూర్తి అయ్యేవరకు. అని, ఆ విధంగా కాకుండా కొత్త పనులేవైనా తీసుకొంటే, ఈ ప్రభుత్వం బాధ్యత వహించదని ఇచ్చినారు.

శ్రీ డి. రామబ్రహ్మం (మప్పం) : Non-block areas లో ఒక్క నూతులకే కాకుండా major పంచాయతీలలో high level tanks కట్టడానికి ఈ స్కీము అన్వయిస్తుందా?

శ్రీ వి. బి. రాజు : Water supply schemes అన్నప్పుడు, బహుశా ఇవికూడా అందులో include అయ్యే ఉంటాయి.

శ్రీ ఎస్. పెద్దన్న (ఖమ్మం-రిజర్వ్‌డ్) : అధ్యక్షా ! ఈ block areasలో త్రవ్వబడినటువంటి బావులలో నీళ్ళు ఉంటే బొక్కెన ఉండదు, బొక్కెన ఉంటే నేమా నీళ్ళు ఉండవు. నీళ్ళు ఉన్నంతకాలము బొక్కెన ఉండదు. ఎండకాలము వచ్చినప్పుడు నీళ్ళు ఉండవు. బొక్కెన తీసుకొనివచ్చివేస్తారు. కాని నేత్యము చాలామంది జనం, అక్కడికి వచ్చిపోయేటటువంటి ప్రయాణీకులు చాలా అవస్థపడు తున్నారు. ఇటువంటి difficulties జరుగకుండా ఎండాకాలములోకూడా నీరు ఉండేటట్లు త్రవ్వించి ఇప్పుడు నీరు ఉండేటట్లు ఏదైనా ఏర్పాటుచేస్తారా?

శ్రీ వి. బి. రాజు : [illegible] అక్కడ ఉంటాయో, లేక వాటిని [illegible] లేక పూడిపోతాయో, వాటి విషయం ప్రభుత్వం జవాబు [illegible] విషయం పరిశీలించి ఎండాకాలములో నీరు ఉండేటట్లుగా ఎక్కడైతే ఐందకనులుంటవో, అక్కడ బోరింగు చేయవలసియుంటుంది. [illegible] 30, 40 శేఉవరకునూడ దీనికి పడుతుంది. కొన్ని difficult cases ఉన్నాయి. కాని చాలావరకు నీరు పడుతున్నది. ఒక బావిలో నీరు పడకపోయినట్లైతే ఇంకో బావి త్రవ్వటంగూడా జరుగుతున్నది.

శ్రీ డి. కె. సత్యారెడ్డి (గద్వాల్) : అధ్యక్షా! గద్వాల్ తాలూకాలో విన్న నే development works mark out చేశారు అంటే, అవి మార్చి లోపల పూర్తి కావేమో. కాబట్టి వాటిని ఎట్లైనా రెండు రోజులవరకు extend చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ వి. బి. రాజు : ఇప్పుడు ఉన్న ఉత్తరువుల ప్రకారం extension కు వీలు లేదండి. అటువంటి బాధ్యత తీసుకొని localగా ఏదైనా చేసేటట్లైతే, దానికి ప్రభుత్వము బాధ్యులు కారు అని మనవిచేస్తున్నాను.

*Smt. Masoma Begum (Pathergatti)* : I would like to ask the Minister if he knows that even in the City there is difficulty regarding the supply of drinking water in places like Attapur.

*Sri V. B. Raju* : The question relates to the Rural Development Programme and not to the Urban Development Programme.

*Mr. Speaker :* Even then, can the Minister reply to the question put by Smt. Masooma Begum.

*Sri V. B Raju* : The original question has no relationship with the Urban Development Programme.

*Mr. Speaker* : But, what is the position ?

*Sri V. B. Raju* : The matter is not within my purview

## Supply of "Palabariga" Wood.

1185—

*(660) Q.— *Sri G. Yellamanda Reddy* : Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether and when, the Wood Workers' Production and Sales Society, V 607 Udayagiri, Nellore District, requested the Forest Department for supply of 'Palabariga' wood and

(b) the action taken thereon?

*The Minister for Agriculture (Sri P. Thimma Reddy)* : (a) Yes, Sir. The President of the Society applied to the Chief Conservator of Forests on 17-10-1957.

(b) It has been reported by the District Forest Officer that it is not possible for the Forest Department to ensure sustained supply of the wood requirements of the Society. He has however been asked by the Chief Conservator of Forests to explore the possibilities for extraction of the wood with a view to make supplies to the Society The matter is thus under consideration

శ్రీ జి. యలమందారెడ్డి : అధ్యక్షా ! ఈ సొసైటీవారు wood కావాలని కోరితే అటవీశాఖ అధికారులు ఉన్నదని ఒకసారి తెలియజేశారు, లేదని మరల తెలియజేశారు నేను కన్సర్వేటర్‌గారిని అడిగాను. ఆ విధంగా ఎందుకు జరిగిందో విచారిస్తామని చెప్పారు. అక్కడ కట్టె ఉన్నది. కాని ఏదో discrepancy ఉన్నది. ఈ విషయం ఆలోచించి కట్టెను సప్లైచేయించడానికి మంత్రిగారు ప్రయత్నిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి : కట్టె ఉంటే అభ్యంతరంలేదు. ఆఫీసర్సును అడిగి, ఉన్నదని రిపోర్టువస్తే, తప్పనిసరిగా సప్లైచేస్తాము. సొసైటీని encourage చేయవలసిన బాధ్యత ప్రభుత్వమునకు ఉన్నది.

శ్రీ జి. యల్లమందారెడ్డి : ఆఫీసర్సు కట్టె ఉన్నదని ముందు రిపోర్టుచేసి తరువాత లేదన్నారు. ఇది ఏ రకంగా జరిగిందో మంత్రిగారు తెలుసుకొని వెంటనే సప్లైచేయిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి : చూస్తాను.

శ్రీ డి. రామబ్రహ్మం : ఈ wood నెల్లూరుజిల్లాలోనే కాకుండా ఇతర ప్రాంతాలలోకూడ ఉన్నది. ఏ బేసిస్ పైన డిపార్టుమెంటువారు దానిని సప్లైచేస్తారో తెలుపుతారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి : ఆ basis ను డిపార్టుమెంటునుంచి కనుక్కోవలసి యుంటుంది.

## *Enhancement of lease period to professional Fishermen in Srikakulam District.*

1186—

*(905) Q.— (*Sri P. Gunnayya*) Will the hon. Minister for Agriculture be pleased to state :

whether the Government propose to enhance the lease period to five years to professional fishermen for estate tanks in Srikakulam District?

*Sri P. Thimma Reddy* : No, Sir.

శ్రీ పి. గున్నయ్య: అధ్యక్షా, ఎక్స్‌టెన్షన్ తీసుకొన్న తరువాత తాసిల్దారు చేపలవృత్తివారికి చెరువును ఒక సంవత్సరమునకు కౌలుకు యిస్తున్నారు. మా జిల్లాలో ఎక్కువగా చేపలు పట్టేవారికి సొసైటీలు రిజిస్ట్రేషన్ చేశారు. అయిదు ఏండ్ల దాకా కౌలుకు యివ్వకపోతే చేపలు ఉత్పత్తి చేయడానికి వీలులేకుండ ఉన్నది. [illegible] పెట్టిన రెండు మూడు మాసములలోగా వారికి ఆర్డరు యిస్తే చేపపిల్లలను చెరువులో పెంచుకొని వృత్తి చేసుకొంటారు. అయిదు సంవత్సరములవరకైనా కౌలుకు యిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి: ఫిషరీస్ డిపార్టుమెంట్ వరకే నాకు సంబంధం. మిగతావి-యీ చేపలన్నీ రెవిన్యూ మంత్రిగారికి సంబంధించినవి.

శ్రీ పి. గున్నయ్య: ఫిషరీస్ డిపార్టుమెంటు తీసుకొన్నవి కూడ ఒక్కొక్క సంవత్సరమునకు కౌలుకు యిస్తున్నారు. మూడు సంవత్సరములకైనా కౌలుకు యిప్పించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె. వెంకటరావు: ఇవ్వడానికి అభ్యంతరం లేదు. గున్నయ్యగారి వంటివారు చేపలు భక్షించడానికి దోవ కలిగి ఉన్నట్లయితే తప్పకుండా యిచ్చేట్లు ఏర్పాటుచేస్తాము.

శ్రీ ఎ. ఎరుకునాయుడు: Lease amount ఏ basis మీద నిర్ణయిస్తారు?

*Mr. Speaker :* It doesn't arise.

## *Demand of Wooden Poles from the Forest Department.*

1187—

*(2137) Q.— *Sri Basava Maniah (Andole)*: Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that the Director of Posts and Telegraphs was demanding wooden poles from the Forest Department; and

(b) whether it is also a fact that a representation was made by the Public of Jogipet, Medak Distsict, for supplying the wooden poles to the Postal Department.

*Sri P. Thimma Reddy :* (a) Yes, Sir.

(b) No representation has been made to the Forest Deparment, in this behalf, by the public of Jogipet.

శ్రీ బసవ మానయ్య: అధ్యక్షా! రెండవదానికి జవాబు 'లేదు' అన్నారు. ఎన్నిసార్లో మేము ఫారెస్టు కన్సర్వేటరుగారికి అప్లికేషన్ పంపినాము. ఇక్కడ స్వయముగా మంత్రిగారికి యిచ్చాము. రెండు సంవత్సరములనుంచి కర్ర యివ్వనందున జోగిపేటలో టెలిఫోన్సు, టెలిగ్రాఫ్స్ ఆఫీసు కార్యక్రమం ఆగిపోయిందని డైరెక్టరు గారు అన్నారు. ప్రభుత్వం తొందరగా కర్రల సప్లై చేస్తుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి: ఆ డైరెక్టరుగారు C. C of Forests కు వ్రాస్తే బాగుండేది. గవర్నమెంటుకు ఆ విషయం తెలిపితే పరిశీలన చేస్తాము.

శ్రీ బసవ మానయ్య: నేను స్వయముగా మంత్రిగారికి అప్లికేషన్ యిచ్చాను. డైరెక్టర్-పోస్టు అండ్ టెలిగ్రాఫ్స్ నారు నాకు లెటర్సు వ్రాశారు. ఫారెస్టు డిపార్టుమెంటువారు కర్రలు యివ్వడంలేదు. జోగిపేటలో పని ఆగిపోయి రెండు ఏండ్లు అయినది.

మిస్టర్ స్పీకర్: మీకు లెటర్సు వచ్చాయా?

శ్రీ బసవ మానయ్య: లెటర్సు వచ్చినవి. వాటిని కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టుకు పంపాను. మంత్రిగారికి స్వయముగా అప్లికేషన్ యిచ్చి చెప్పాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి: కాగితాలు డిపార్టుమెంటుకు పంపాము. అది కేంద్ర ప్రభుత్వ పోస్టల్ డిపార్టుమెంటువారికి, ఇక్కడ ఫారెస్టు డిపార్టుమెంటువారికి సంబంధించిన విషయం. కరెస్పాండెన్సు ఉంటుంది. త్వరగా అయ్యేట్లు చూస్తాము. గౌరవ సభ్యులు తొందరపడుతున్నట్లున్నది, కాబట్టి యింకొంచెం త్వరగా చూస్తాము.

శ్రీ బసవ మానయ్య: అటవీశాఖామంత్రిగారు రెండేళ్ళనుంచి చూస్తానే ఉన్నారు. దయచేసి రెండు నెలలలో వచ్చేట్లు చూస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి: ఆ కాగితాలు డిపార్టుమెంటు పరిశీలన చేసిన తరువాత నా వద్దకు వచ్చినప్పుడు చూడవలసివస్తుంది.

## *V. R. C. Higher Elementary School, Nellore.*

**1188—**

*(1347) Q.— *Sri K. Kasi Reddy:* Will the hon. Minister for Education be pleased to state:

(a) whether there is any proposal before the Government to take over the V. R. C. Higher Elementary School, Nellore; and

(b) if so, when?

*The Minister for Education* (*Sri S. B. P Pattabhi Rama Rao*).

(a) No

(b) Does not arise.

శ్రీ వి. కోదండరామరెడ్డి : అధ్యక్షా ! ఈ వి. ఆర్. సి. హైయ్యర్ ఎలిమెంటరీ స్కూలు ఎక్కడిది? వెంకటగిరి రాజాగారి కాలేజి ఆధ్వర్యంక్రింద జరుగుతోందా? ఇంకేదైనా స్కూలా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : వెంకటగిరి రాజాగారికాలేజి, హైస్కూలు పేరు వినియుంటిమేగాని, అక్కడ అటువంటి హైయ్యర్ ఎలిమెంటరీ స్కూలు ఉన్నట్లు మాకు ఫోకట్టా రాలేదు.

## *House Sites to Harijans of certain Village in Mahboobnagar Taluk.*

1189—

*(1658) Q.— *Sri Egoor Chinnappa*: Will the hon. Minister for Education be pleased to state.

(a) the reasons for not providing house sites to Harijans of Eppaturu, Dharmapuram and Gajulapeta of Mahabubnapar Taluk and District, despite their repeated requests since two years to the officers at taluk and district levels; and

(b) whether the house sites will be provided to them atleast now to facilitate construction of houses before the rainy season?

*Sri S. B. P. Pattabhi Rama Rao*: (a) and (b) The Harijans of Gajulapeta village have since been provided with house sites. In regard to the other villages, the question of acquiring house sites, was considered previously but the matter was dropped, as the lands applied for by the Harijans were not suitable for house sites. However necessary action is being taken to acquire alternative lands for them.

శ్రీ ఇ. చిన్నప్ప : అధ్యక్షా ! ఇప్పటూరువారికి డిప్యూటీ కలెక్టరు చాలా కాలం క్రిందట lands యిచ్చారు. తరువాత అది మార్చారు. ఇవ్వలేదని కంప్లైంట్సు వచ్చాయి. వారికి చాలా యిబ్బందిగా యున్నది. ఇప్పటూరువారికి, గాజులపేటవారికి కూడ అదే విధంగా ఉంది. ఊరుబయట అయితే తరి భూములు చుట్టుపట్ల ఉంటాయి. కాబట్టి యిబ్బంది వస్తోంది. ఊరిలోనే మధ్యన ఉన్నప్పుడు అక్కడక్కడ యిచ్చుటకు ప్రభుత్వం చర్యతీసుకొంటుందా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : Suitable lands ఉంటే

తప్పక యిస్తాము కాని సాధారణంగా హరిజనులు ఇండ్లస్థలాలకొరకు దరఖాస్తు పెట్టుకొన్న భూమి, ఎక్కడో వీలుకానిచోటనో, లేక ఆ భూమి ఉన్నవారికి ఇబ్బంది అయ్యే పద్ధతిలోనో, లేక ఆ గ్రామంలో ఉండే కక్షలవల్ల యివ్వడానికి వీలులేనటువంటి, suitable కానటువంటి భూమికి దరఖాస్తు పెట్టుకొనుట జరుగుతున్నది. వీలున్నచోట్ల తప్పక యిస్తాము. అనుమానం లేదు. ఆ భూమిని గురించి విచారణ చేయించవలసివచ్చినప్పుడుకూడ చాల కాలవిలంబనం అవుతున్నది. కాబట్టి apply చేసేటప్పుడే suitable lands కు apply చేస్తే త్వరగా యిచ్చుటకు వీలవుతుంది.

శ్రీ ఇ. చిన్నప్ప : చుట్టూ ఉన్న భూమి తరిభూమి అయితే యిబ్బంది కలుగుతుంది. ఆహారోత్పత్తికి ఇబ్బంది. అందువలన గ్రామానికి సమీపములో కావాలంటున్నారు. ఖుష్కీ భూమి ఎక్కడో దూరంగా చూపిస్తే యిబ్బంది. అందుకొఱకు గ్రామంలోనే అక్కడ ఒక ఇంటికి, ఇక్కడ ఒక యింటికి చూపించినా బాగుంటుంది. గ్రామంలో మధ్యమధ్యన చేర్చుకొన్నట్లు ఉంటుంది.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : నా అభిప్రాయం చెప్పాను. ఊరి మధ్యన యివ్వడం సక్రమమైన పద్ధతి, న్యాయమైన పద్ధతి; హరిజనులను వేరే కులముగా ఉంచడం సరైనది కాదు. అయితే అటువంటి స్థలంకూడ దొరకాలి. ఇదివరకే కిక్కిరిసి ఉన్న పల్లెలలో మళ్ళీ అదనంగా యివ్వాలంటే యిబ్బంది. సామాజికంగా, చిన్నప్పగారు చెప్పినది మంచి విషయం. సానుభూతితో ప్రభుత్వం పరిశీలిస్తుంది.

## *Sub-Court at Kavali.*

**1191—**

***(2067-M) Q.— *Sri S. Vemayya* [ *Put by Sri S. Kasi Reddy* ]. Will the hon. Minister for Law be pleased to state: whether there are proposals to shift the Sub-Court of Kavali of Nellore district to Nellore, now?**

*The Minister for Law (Sri G. Venkata Reddy Naidu)*: No, Sir. There is no such proposal before the Government.

## *Well at Arepalli.*

**1192—**

***(2004) Q.— *Sri S. V. K. Prasad (Channur)*: Will the hon. Minister for Local Administration and Labour be pleased to state:**

**(a) whether it is a fact that a well was constructed at Arepalli, Warangal District, on the Hanamkonda-Mulugu road for drinking water; and**

**(b) whether it is also a fact that there is no water in it?**

*The Minister for Local Administration & Labour (Sri D. Sanjivayya)*: (a) Yes

(b) No.

## *Minimum Wage Committee for Road Transport Labour*

1193—

*(2092) Q.— *Sri V Visweswara Rao*: Will the hon. Minister for Local Administration and Labour be pleased to state :

(a) whether any Minimum Wages Committee was constituted for the Road Transport Labour and

(b) if so, when?

*Sri D. Sanjivayya*: (a) No, Sir.

(b) Does not arise.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: వీళ్ళ జీతాల విషయంలో ఆందోళన ఉన్నది కాబట్టి, వెంటనే ప్రభుత్వం ఇతర డిపార్టుమెంట్సుకు నియమించినట్లుగానే, ఒక మినిమమ్ వేజ్ కమిటీని నియమిస్తారా?

శ్రీ డి. సంజీవయ్య: మినిమమ్ వేజ్ ఫిక్సేషన్ రెండు రకాలుగా చేయవచ్చును. ఒకటి-ఒక కమిటీని వేయవచ్చును. లేదా రెండు—ఒక ఆఫీసర్‌ను అపాయింట్ చేసి రిపోర్టు తెప్పించుకొని, దానిని స్టేట్ మినిమమ్ వేజెస్ ఎడ్వయిజరీబోర్డు ముందుపెట్టి వారి సలహా ప్రకారం చేయవచ్చును. ప్రభుత్వము యీ రెండు విషయాలను ఆలోచన చేసి, యీ స్టేట్ మినిమమ్ వేజెస్ ఎడ్వయిజరీ బోర్డుయొక్క సలహా తీసుకొని, ఒక ఆఫీసరును అపాయింట్ చేసి, అతనిద్వారా రిపోర్టు తెప్పించి, మళ్ళీ ఆ రిపోర్టును స్టేటు మినిమమ్ వేజెస్ ఎడ్వయిజరీబోర్డు ముందుపెట్టి నిర్ణయం చేయాలనే నిర్ణయానికి వచ్చింది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: ఆ ఆఫీసర్‌ను నియమించారా? నియమిస్తే, వారి పేరు ఏమిటి? ఎంతకాలంలో రిపోర్టు ఇవ్వాలని చెప్పారు?

శ్రీ డి. సంజీవయ్య: ఇంతకాలంలోపల ఇవ్వాలనిచెప్పలేదు. 16-8-58వ తేదీన స్టేట్ మినిమమ్ వేజెస్ ఎడ్వయిజరీ బోర్డువారు నిర్ణయం చేసినారు. వారి నిర్ణయము ప్రకారము, లేబర్ కమీషనర్‌గారిని రిపోర్టు సబ్‌మిట్ చేయమన్నారు. వారి రిపోర్టు త్వరలో వస్తుందని ఆశిస్తున్నాము. 27-12-58 న ఒక క్వెశ్చనీర్ కూడ పంపించారు. దానికి సమాధానం వచ్చిన తరువాత, పరిశీలనచేసి, వారు రిపోర్టు పంపిస్తారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: స్టేటు మినిమమ్ వేజెస్ ఎడ్వయిజరీబోర్డు వారు ఒక ఆఫీసర్‌ను వేయమన్నారా? లేక ఒక కమిటీని వేయమన్నారా?

శ్రీ డి. సంజీవయ్య: ఆ ఆఫీసరును రిపోర్టు పంపించమన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: స్టేట్ మినిమమ్ వేజెస్ ఎడ్వయిజరీబోర్డు వారు ఇతర ఇండస్ట్రీస్‌కు సంబంధించికూడ కొన్ని నిర్ణయాలు చేసినారు. అక్కడ ఉన్న ట్రేడ్ యూనియన్ రిప్రజంటేటివ్స్‌నుకూడ వేశారు. అదే విధంగా ఇక్కడ కూడ ట్రేడ్ యూనియన్ రిప్రజెంటేటివ్స్‌తో ఒక కమిటీని ఎందుకు వేయలేదు?

శ్రీ డి. సంజీవయ్య: స్టేట్ మినిమమ్ వేజెస్ ఎడ్వయిజరీ బోర్డులో లేబర్ రిప్రజెంటేటివ్స్ ఉన్నట్లు నాకు జ్ఞాపకము. వారియొక్క సలహా ప్రకారమే ఆఫీసర్‌నుఅపాయింట్ చేస్తే త్వరగా పని జరుగుతుందని ప్రభుత్వం ఉద్దేశపడింది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అసలు, మినిమమ్ వేజెస్‌కు ఒక కమిటీని ప్రభుత్వం వేసింది. వన్ మేన్ కమిటీగా, ఒకే ఒక ఆఫీసర్‌ను వేశారు అక్కడ బాగా పనిచేస్తున్నటువంటి ట్రేడ్ యూనియన్ ఒకటి ఉన్నది. దాని రిప్రజెంటేటివ్స్‌ను కూడ ఇందులో ఎందుకు తీసుకోలేదు?

శ్రీ డి. సంజీవయ్య: మేము స్టేట్ మినిమమ్ వేజెస్ ఎడ్వయిజరీబోర్డు యొక్క సలహాప్రకారం చేస్తున్నాము. స్టేట్ మినిమమ్ వేజెస్ ఎడ్వయిజరీబోర్డులో కార్మిక ప్రతినిధులుకూడా ఉన్నారు. వారందరూ అంగీకరించి "ఆఫీసర్‌ను వేస్తే త్వరగా జరుగుతుంది; కమిటీ వేస్తే చాలా ఆలస్యం జరుగుతుంది" అని చెప్పారు కనుక, ప్రభుత్వం ఆఫీసర్‌ను నియమించుటకు నిర్ణయంచేసింది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: వారు రిపోర్టు సబ్‌మిట్ చేయటానికి టైమ్ ఫిక్స్ చేయటానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ డి. సంజీవయ్య: ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా వారు రిపోర్టు సబ్‌మిట్ చేయటానికి ప్రయత్నిస్తారు.

## *Railway Line between Amadalavalasa and Srikakulam.*

1194—

*(2562) Q.— *Sri P. Gunnayya*: Will the hon. Minister for Communications be pleased to state:

whether the State Government propose to request the Central Governmet to construct a railway line between Amadalavalasa and Srikakulam?

*The Minister for Commmications* (*Sri M. Narsing Rao*): The Government do not propose at present to take up this matter since the policy of the Government of India in regard to construction of

new lines, is to give priority to areas where steel and coal industries could be developed This matter has therefore to wait for better times

అధ్యక్షా! ఆముదాలవలసనుండి శ్రీకాకుళం వరకు రైల్వేలైను వేయాలని యీ ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వాన్ని కోరలేదు. కేంద్ర ప్రభుత్వం తన పాలసీని యీ ప్రభుత్వానికి చెప్పింది. బొగ్గు, ఇనుము, ఉక్కు ఇండస్ట్రీస్ ఉన్నచోట కొత్త రైల్వేలైన్సు వేస్తామని కేంద్ర ప్రభుత్వం యీ ప్రభుత్వానికి చెప్పింది. అందుచేత యీ ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వమును కోరటము అనవసరమని అనుకొన్నాము.

శ్రీ పి. గున్నయ్య: అధ్యక్షా! జిల్లా హెడ్ క్వార్టర్సు అయిన శ్రీకాకుళంకు తొమ్మిది మైళ్ళ దూరంలో రైలుస్టేషన్ ఉన్నది. పోనీ, ఆముదాలవలసనుండి జిల్లా హెడ్ క్వార్టర్సువరకు గవర్నమెంట్ బస్సులైనా వేయటానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తారా?

మిస్టర్ స్పీకర్: గవర్నమెంట్ బస్సులను ఆ ప్రాంతంలో కొన్ని, యీ ప్రాంతంలో కొన్ని (యీ విధంగా అక్కడక్కడ) వేయటం సాధ్యం కాదని ఇదివరకు మంత్రిగారు చెప్పారు.

శ్రీ పి. గున్నయ్య: పోనీ, ప్రయివేటు బస్సులైనా అక్కడ నడిపించటానికి ప్రభుత్వంవారు ప్రయత్నం చేస్తారా?

శ్రీ యం. నరసింగరావు: ఆ ప్రశ్న ముఖ్యమంత్రిగారిని అడిగితే మంచిది. గౌరవ సభ్యులు దానినిగురించి మంత్రిగారికి రిప్రజెంట్ చేయవచ్చును.

శ్రీ పి. గున్నయ్య: రెండవ పంచవర్ష ప్రణాళికలో అయినా, కలికిపట్నంనుండి వంశధారకు ఒక రైల్వే లైను వేయించటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? కలికిపట్నంనుండి వంశధారకు ఒక లైను వేస్తారని తెలిసింది. అది నిజమేనా?

శ్రీ యం. నరసింగరావు: అక్కడ లేదు. బస్తర్ స్టేటులో ఉన్న బైలదిలానుండి కొత్తవలసవరకు సర్వే చేయటానికి భారత ప్రభుత్వము అనుమతి ఇచ్చింది.

మిస్టర్ స్పీకర్: రైల్వేలైను వేయటానికా?

శ్రీ యం. నరసింగరావు: అవునండి.

## *Executive Officers of H. R. E.*

1195—

*(2214) Q *Sri Y Channayya (Repalle)* Will the hon. Minister for Endowments and Industries be pleased to state:

(a) Whether the service of the Executive Officers of the Religious and Charitable Endowments in the Andhra Area has been reckoned as Government Service, and

(b) If not, the reasons therefor?

*The Minister For Endowments & Industries: (Sri A. Bhagavantha Rao)* (a) No, Sir.

(b) The Executive Officers are only servants of the temples concerned, receiving their pay from the temple funds Hence they are not Government Servants

(ఎ) లేదండి

(బి) ఈ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు అనేవారు దేవాలయాలకు సంబంధించిన ఆఫీసర్సు కాబట్టి వారిని గవర్నమెంట్ సర్వెంట్సుగా రికగ్నయిజ్ చేయటమనేది లేదు. వారి జీతభత్యాలు టెంపుల్ ఫండ్స్‌నుండి ఇవ్వబడతాయి.

శ్రీ వై. చెన్నయ్య: అధ్యక్షా! వారు రిటైరైన తర్వాత పెన్షన్ వచ్చే సౌకర్యం లేదు. దానివల్ల వారికి ఇబ్బందిగా ఉంటుంది. కాబట్టి ఆ విషయం ఆలోచిస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు: ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ సర్వీసును ప్రావిన్షియలైజ్ చేయాలనేది ప్రస్తుతం ప్రభుత్వ ఆలోచనలో ఉన్నది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు. ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సును నియమించేది ప్రభుత్వమే కాబట్టి, వారి సర్వీసును వెంటనే ప్రావిన్షియలైజ్ చేయటానికి ప్రభుత్వంవారు పూనుకొంటారా? వారికి కావలసిన సౌకర్యాలు కలిగిస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు: ప్రస్తుతం ఆ విషయం ఆలోచనలో ఉన్నదని మనవిచేశాను. అయితే కాన్‌స్టిట్యూషనల్‌గా ఏదైనా ఆర్టికల్ అమెండ్ చేస్తాం దేమోననే పాయింట్ పరిశీలనలో ఉన్నది.

శ్రీ బి. అప్పారావు (తిరువూర్): ఇప్పుడు ఎంతమంది ఆఫీసర్స్ రాష్ట్రంలో ఉన్నారు?

శ్రీ ఎ. భగవంతరావు: ఆ వివరాలు లేవు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : ఏ సెలక్షన్సు పబ్లిక్ సర్వీసు కమీషన్ వారికి అప్పగించారో పబ్లిక్ సర్వీసు కమీషన్ వారు సబ్ మిట్ చేసిన లిస్టునుండి కమీషనర్ సెలక్టు చేయాలని ప్రభుత్వం ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వటానికి ఆలోచనచేస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు : ఆలోచన చేయము.

శ్రీ జె. ఆనందరావు (మెట్‌పల్లి) : తెలంగాణాలో (ఉదాహరణకు వేములవాడలో) కార్యనిర్వాహక అధికారులు ఉన్నారు. వారికికూడా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు కూడా ఉన్నవా? వాళ్ళను ఏ బేసిస్ మీద అపాయింట్ చేస్తారని వాళ్ళ పదవి ఎంతకాలం ఉంటుంది?

శ్రీ ఎ. భగవంతరావు . ఈ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు ఆంధ్ర ఏరియాలో మాత్రమే ఉన్నారు. తెలంగాణా ఏరియాలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అంటూ టెంపుల్స్‌లో ఎవరూ లేరు.

శ్రీ జె. ఆనందరావు : తెలంగాణాలో ప్రభుత్వం కార్యనిర్వాహకవర్గమును ఏర్పాటుచేస్తున్నారు. ఆ విధంగానే వేములవాడలో ఏర్పాటుచేశారు. నాన్-అఫిషియల్స్‌ను ఏర్పాటుచేశారు. వారి పదవీకాలం ఎంతవరకు ఉంటుంది? వారిని ఏ బేసిస్‌మీద ఏర్పాటుచేశారు?

శ్రీ ఎ. భగవంతరావు : తెలంగాణాలో, దేవాలయాల పరిపాలన నిర్వహణకొరకు ట్రస్టుబోర్డులాగా, ఒక కమిటీ కాన్‌స్టిట్యూట్ చేయబడింది. ఆ కమిటీలోని మెంబర్సు నాన్-అఫిషియల్స్. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు ఆఫీషియల్స్. దీనికి దానికి సంబంధంలేదు. ఈ నాన్-అఫిషియల్ కమిటీ 3 సంవత్సరాలు ఉంటుంది.

శ్రీ జె. ఆనందరావు ఆ కమిటీని ఏ బేసిస్‌పైన ఏర్పాటుచేస్తున్నారు?

శ్రీ ఎ. భగవంతరావు : "దేవాలయ పరిపాలన నిర్వహణలో వీరు గవర్నమెంటుకు సహాయం చేస్తారు" అని అక్కడి కలెక్టర్ రిపోర్టును పంపిస్తారు. వారి రిపోర్టునుబట్టి మేము కాన్‌స్టిట్యూట్ చేస్తాము.

మిస్టర్ స్పీకర్ : ఇంతటితో ప్రశ్నోత్తరముల సమయము అయిపోయినది.